క్లుప్తంగా

వైఎస్ జగన్‌ను కలిసిన ఫయాజ్‌బాషా



జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఫయాజ్‌బాషా

తాడిపత్రిటౌన్: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పట్టణానికి చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్‌బాషా బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర కార్యదర్శిగా తనకు పదవి ఇచ్చినందుకు ఫయాజ్‌భాషా మాజీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్ మోహన్‌రెడ్డి తనకు సూచించినట్లు ఫయాజ్‌బాషా తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వాటర్ ట్యాంకులు, ఆర్‌ఓ ప్లాంట్లు, స్పాట్ డెలివరీ ట్యాంకులు పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని వారిని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, మేనేజర్ రాంబాబు, డీఈ హేమచంద్ర, ఏఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


గేట్స్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఎంపిక



వెబ్ సైట్‌లో ఆలోచనలను పొందుపరుస్తున్న విద్యార్థులు

గుత్తి: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన దేశంలోనే అతి పెద్ద స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 ఎంపిక కార్యక్రమం గుత్తిలోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా గేట్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ హ్యాకథాన్ మానవాళి ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక వేదికన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు తమ ఆలోచనలు, పునరుత్పాదక శక్తి, అగ్రికల్చర్, స్మార్ట్ వెహికల్స్, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీలకు సంబంధిందించిన అంశాలను ఈనెల 30లోపు హ్యాకథాన్ వెబ్‌సైట్‌లో పంచుకోవాలన్నారు. అనంతరం రెండు టీం లను ఎంపిక చేసి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వెబ్ సైట్‌లో పొందుపరిచారు. కార్యక్రమంలో గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శోభా, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్ బాషా, అధ్యాపకులు ల్గొన్నారు.

పంచాయతీలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ఇంటింటా చెత్త సేకరణను పరిశీలిస్తున్న ఎంపీడీఓ యోగానందరెడ్డి

గార్లదిన్నె: చెత్తసేకరణ కేంద్రం ద్వారా సేంద్రియ ఎరువులు విక్రయించి పంచాయతీలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీడీఓ యోగానందరెడ్డి పేర్కొన్నారు.బుధవారం కేశవాపురం చెత్త సేకరణ కేంద్రం, గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను గ్రీన్ అంబాసిడర్లు అందించాలన్నారు. పంచాయతీ అధికారులు ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా అవగాహన కల్పించాలన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

యాడికి: వేములపాడు వద్ద బైక్‌పై నుంచి పడి ఓవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. పెద్దపప్పూరు మండలం చీమలవాగు పల్లి గ్రామానికి చెందిన మద్దిలేటి గుత్తి తాడిపత్రి రహదారిలో ఉన్న రైల్వే గేటు వద్ద విధులు నిర్వహించేవాడు. బుధవారం రాత్రి డ్యూటీ దిగిన మద్దిలేటి తన కుమారుడితో కలిసి బైక్‌పై యాడికికి పని ముగించుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. వేములపాడు వద్ద ఉన్న వంక వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో మద్దిలేటి కాలుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు మద్దిలేటిని 108 వాహనంలో తాడిపత్రికి తరలించారు.

వంతెన.. ఇక అంతేనా!



ఇసుక అక్రమ తవ్వకం వల్ల బయటకు వచ్చిన పునాదులు



దెబ్బతిన్న భీమ్‌పై భాగం

తాడిపత్రి రూరల్: పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద పెన్నానదిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఈనేపథ్యంలో వంతెనపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. 1993–94 మధ్యకాలంలో పెన్నానదిపై బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. వాస్తవానికి వంతెన జీవితకాలం 50 ఏళ్లు. అయితే పనులు నాసిరకంగా చేపట్టడం, నిర్వహణ సరిగా లేకపోవడంతో 33 ఏళ్లకే శిథిలావస్థకు చేరిందని పులువురు పేర్కొంటున్నారు. ఇసుక తవ్వకాల వల్ల బ్రిడ్జి పునాదులు బయటకు వచ్చాయి. వంతెన భీమ్‌లు పెచ్చులూడుతున్నాయని, బేరింగ్‌లు పాతబడటంతో పని చేయడం లేదని ఎన్‌హెచ్ ఇంజనీర్ రామకోటేశ్వరరెడ్డి చెబుతున్నారు. నిపుణులతో వంతెనను పరిశీలింప జేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



పెచ్చులూడుతున్న వంతెన భీమ్



వంతెన రిపేరీలో ఉందంటూ ఏర్పాటు చేసిన బోర్డు

పారిశుధ్యం మెరుగునకు కృషి చేయండి

గుంతకల్లుటౌన్: పట్టణంలో గ్యాంగ్ వర్క్‌ల ద్వారా పారిశుధ్యం మెరుగునకు కృషి చేయాలని మున్సిపల్ ఆర్‌డీ జి.నాగరాజు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. నిర్లక్ష్యంగా పనిచేస్తున్న పలువురు అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. గతంలో రావాటర్ పంప్‌హౌస్ వద్ద రెండు మోటార్ల చోరీ, ఓ చిరుద్యోగి నుంచి ఓ అధికారిణి లంచం అడిగినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానన్నారు. చెత్తసేకరణ కాంపాక్టర్, ట్రాక్టర్లను మరమ్మతులు చేయించి క్రమంగా చెత్తసేకరణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు గానూ దశలవారీగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బట్ట, జూట్‌బ్యాగులను డ్వాక్రా మహిళల ద్వారా తయారు చేయించి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి, ఎంఈ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఆర్‌డీ నాగరాజు

విద్యార్థులకు పరిశోధనలు ఎంతో అవసరం

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులకు చదువులతోపాటు పరిశోధనలు ఎంతో అవసరమని ప్రొఫెసర్ డాక్టర్ ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈడీపీ సెల్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా హాకథాన్ (ఎస్ఐహెచ్) 2025 సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు 120 జట్లుగా 720 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీటిలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ విభాగాలకు సంబంధించి వారి సృజనాత్మక పరిష్కారాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు స్మార్ట్ ఎడ్యుకేషన్ హెల్త్ టెక్నాలజీ, ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్, స్మార్ట్ ఆటోమేషన్, విపత్తు నిర్వహణ లాంటి విభిన్న రంగాలను ఆకలింపు చేశాయన్నారు. మొత్తం 120 జట్లలో ప్రదర్శన తరువాత 50 టాప్ జట్లుగా ఎంపికయ్యాయన్నారు. ఈ జట్లు డిసెంబర్–2025లో ఏఐసీటీఈ ఆధ్వర్యంలో జరగబోయే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2025 పాల్గొనేందుకు ఎంపిక అయ్యాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రంజిత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ సాయి చైతన్య కిశోర్, ఐఈడీపీ సెల్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



ఆవిష్కరణలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అన్నపూర్ణాదేవీ నమోస్తుతే!



గుంతకల్లులో అన్నపూర్ణదేవిగా కొలువుదీరిన వాసవీ మాత



గుంతకల్లులో పూజలందుకున్న కన్యకాపరమేశ్వరీ దేవి



గుంతకల్లులో అన్నపూర్ణదేవిగా కొల్హాపురి మహాలక్ష్మి



గుత్తి రూరల్: సేవాఘడ్‌లో అన్నపూర్ణదేవిగా మాతా జగదాంబ



గార్లదిన్నె: కల్లూరులో గాయత్రీదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం వివిధ ఆలయాల్లో అమ్మవార్ల మూలవిరాట్లను వివిధ రూపాలలో అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేపట్టారు.

సాక్షి బృందం:



గుత్తి: కంచి కామాక్షిగా వాసవీ మాత



యాడికిలో చాముండేశ్వరీగా వాసవీమాత



బీకేఎస్‌లో అన్నపూర్ణదేవిగా ముసలమ్మ తల్లి



పెద్దపప్పూరు: రామకోటిలో సంతానలక్ష్మిగా చౌడేశ్వరిదేవి



తాడిపత్రిలో గాయత్రి రూపంలో వేదగాయత్రిదేవి



బుగ్గరామలింగేశ్వర ఆలయంలో చంద్ర ఘంటదేవిగా అమ్మవారు



పామిడి: అన్నపూర్ణదేవి రూపంలో అంబాభవాని



తరిమెలలో అన్నపూర్ణ అలంకరణలో చౌడేశ్వరి

మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

యాడికి: మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని రాయలచెరువు, యాడికి పీహెచ్‌సీ వైద్యులు అప్పయ్య, దేవరాజన్, పరమేశ్వర, సుమంత్ రెడ్డి సూచించారు. బుధవారం పుప్పాల, చందన గ్రామాల్లో స్వస్థ్ నారీ- సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు షబ్బీర్, రాంప్రసాద్ గౌడ్, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలో బుధవారం ఎంపీడీఓ కే తేజోత్స్న ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించారు.

స్మార్ట్ కార్డుల మిషన్లు పంపిణీ

తాడిపత్రి రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రేషన్ డీలర్లకు స్మార్ట్‌కార్డు మిషన్లను తహసీల్దార్ సోమశేఖర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఏడీఏ వెంకటరాముడు

గుత్తి: పంట కోత ప్రయోగాలు పకడ్బందీగా నిర్వహించాలని ఏడీఏ వెంకటరాముడు, ఏఓ ముస్తాక్ అహ్మద్, ఏఎస్ఓ శ్రీనివాస నాయక్ ఆదేశించారు. గుత్తిలోని ఏఓ కార్యాలయంలో బుధవారం పంట కోత ప్రయోగాలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పంట కోత ప్రయోగాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలపై వివరించారు.

వైఎస్ జగన్‌తో భేటి



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రశాంత జీవనం సాగించండి



మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దవడుగూరు: ఫ్యాక్షన్ గ్రామాల్లోని ప్రజలు గొడవలు మాని ప్రశాంత జీవనం సాగించాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి పేర్కొన్నారు. బుధవారం క్రిష్టిపాడు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో జరిగిన కేసుల్లోని ముద్దాయిలు, నేరస్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకరావాలన్నారు. పాత కక్షలను మనస్సులో పెట్టుకొని గొడవలకు పాల్పడవద్దని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టామన్నారు. కార్యక్రమంలో సీఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

శింగనమల: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ లలితమ్మ అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోషకాహార నిపుణురాలు సుధారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

పామిడి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ పీఓ అక్కులన్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అనంతకుమారి, పీడీ రామకృష్ణ, ఉపన్యాసకుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

గుంతకల్లు రూరల్: నక్కనదొడ్డి గ్రామ సమీపంలో నున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిపోలో బుధవారం నారాయణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఐఓసీ గత కొద్దిరోజుల క్రితం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన నారాయణ చారిటబుల్ ట్రస్టు సభ్యులు దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈక్రమంలో వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.

గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బారన్‌సాహెబ్

పెద్దవడుగూరు: గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపీడీఓ బారన్‌సాహెబ్, ఎంపీపీ శ్రీదేవి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ పురోగతిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రభుత్వం విడుదల చేసే నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు.

పామిడి: ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో బుధవారం స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కే తేజోత్స్న జీరో పావర్టీ, పీ-4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈఓఆర్డీ సీ అశ్వర్థ నాయుడు, రీసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నీ



ఫుట్‌బాల్ టోర్నీకి గ్రౌండ్‌ను సిద్ధం చేస్తున్న దృశ్యం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్రీడామైదానంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు ఫుట్‌బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలియజేశారు. గౌతమి పురి ఫుట్ బాల్ అసోసియేషన్, ఆర్డీటీ, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏపీతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక జట్లు టోర్నీలో పాల్గొంటాయన్నారు. ఈ మేరకు గ్రౌండ్‌ను ద్ధం చేశారు. టోర్నీలో విన్నర్స్‌కు రూ. 50 వేలు, రన్నర్స్‌కు రూ. 25 వేలు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

నడిరోడ్డుపై చెత్త కుండీ



రోడ్డుపై ఏర్పాటు చేసిన చెత్త కుండీ

గుత్తి: పట్టణంలోని బీసీ కాలనీలో పెద్దమ్మ గుడి వద్ద రోడ్డుపై చెత్త కుండీని ఏర్పాటు చేశారు. జనాలు ఇళ్లలోని చెత్త, చెదారాన్ని చెత్త కుండీలో వేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. నడి రోడ్డుపై అదీ పెద్దమ్మ గుడి వద్ద చెత్త కుండీ ఏర్పాటు చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నామని దాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి

గార్లదిన్నె: ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ అనంతపురం డివిజన్ సభ్యులు లోలూరు కుళ్లాయప్ప కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ రైట్స్‌డే కార్య క్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై ఎస్సీ,ఎస్టీకాలనీల్లో నెలకొ న్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

ఆత్మకూరు: పంపనూరు గ్రామంలోని సర్పరూప సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండీలోని కానుకలను లెక్కించారు. మొత్తంగా రూ.11,31,235 ఆదాయం వచ్చినట్లు ఈఓ బాబు తెలియజేశారు.